www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 25 సెప్టెంబర్ 2025



15న రెడ్ క్రాస్‌కు కొత్త మేనేజ్‌మెంట్ కమిటీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు నూతన మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు అక్టోబర్ 15న కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్టు కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెడ్‌క్రాస్ మేనేజ్ కమిటీ ఎన్నికల సమావేశం జిల్లా కలెక్టర్, తూర్పు గోదావరి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ అధ్యక్షతన నిర్వహిస్తారని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా శాఖకు కొత్త మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుల ఎన్నికలు ఈ సందర్భంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ఎన్నికల్లో పాల్గొనేందుకు జిల్లా రెడ్‌క్రాస్ శాఖలో సభ్యత్వం కలిగిన పేట్రాన్, వైస్ పేట్రాన్, లైఫ్ మెంబర్స్, లైఫ్ అసోసియేట్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

నత్తనడకన ఇ-క్రాప్

జిల్లాలో 57 శాతమే నమోదు
నెలాఖరు నాటికి పూర్తికి కసరత్తు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో ఇ-క్రాప్ నమోదు నత్తనడకన సాగుతోంది. ఈ క్రాప్ బుకింగ్‌కు రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానశాఖ సిబ్బంది అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారు. నెట్‌వర్క్ సమస్యలే నమోదు ఆలస్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. పిఎంఎఫ్‌బివై పథకంలో రైతులకు లబ్ధి చేకూర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇ-క్రాప్ బుకింగ్‌లో జిల్లాలో కేవలం 27 శాతమే పూర్తయ్యింది. ఈ నెలాఖరునాటికి పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలోని 18 మండలాల్లో (రాజమహేంద్రవరం మినహా) ఈ ఏడాది వరి సాగు విస్తీర్ణం 1.75 లక్షల ఎకరాల్లో చేయాల్సి ఉంది. జిల్లాలో వ్యవసాయ, వాణిజ్య, ఉద్యాన పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఇ-క్రాప్ బుకింగ్ ద్వారా ఏ రైతు, ఏ సర్వే నెంబరులో ఏ రకం పంట, ఎంత సాగు చేశాడో తెలుసుకోవడంతో పాటు వారికి పిఎంఎఫ్‌బివై (ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన) పథకం కింద క్రాప్ ఇన్సూరెన్స్ చేసిన పంటలకు నష్టపరిహారం అందించే వీలుంటుంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఇ-కర్షక్ యాప్‌ను ప్రవేశపెట్టి ఆర్‌బికెలలోని విఎఎలు, విఆర్‌ఒలకు శిక్షణ ఇచ్చి సంయుక్తంగా కార్యనిర్వహణ కోసం రంగంలోకి దించింది. తొలి గడువు గత నెల 31వ తేదీ నాటికి లక్ష్యాన్ని చేరుకోలేదు. ఇ-కర్షక్ యాప్ ద్వారా రైతులు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఫలితంగా క్షేత్రస్థాయిలో సాగు వివరాలను అధికారుల వద్ద పూర్తి సమాచారం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. దీనికోసం ఆర్‌బికెలలోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ట్యాబులో ఇ-కర్షక్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వీఆర్‌వోలతో కలసి క్షేత్రస్థాయిలో సాగు చేసిన పంట వద్దకు రైతును తీసుకెళ్లి ఫొటోలు, సాగు విస్తీర్ణం, సర్వే నెంబర్లను నమోదు చేయాల్సి ఉంది. కాగా విఎఎలు ట్యాబ్‌లో కాక వారి సొంత మొబైల్‌ఫోన్లలో ఇ-కర్షక్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడంతో అసలు సమస్య వచ్చింది. 3జి ర్యామ్ ఉన్న ట్యాబుల్లోనే ఇ-కర్షక్ యాప్‌లో నమోదు చేస్తే సర్వర్ ఆలస్యం కారణంగా పంట సాగు వివరాలు అప్‌లోడ్ ఆలస్యమవుతూ వచ్చింది. ఇకపోతే 5జి, 6జి ర్యామ్ సామర్థ్యం ఉన్న మొబైల్‌ఫోన్లలో ఇ-కర్షప్ యాప్‌లో వివరాలు నమోదు చేసినా హ్యాకింగ్ అవుతుందేమో అని సందేహాలు వచ్చాయి. దీంతో క్రాప్ బుకింగ్ ఆలస్యమవుతూ వచ్చింది. ఆగస్టు 31వ తేదీకి జిల్లావ్యాప్తంగా ఇ-క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని కలెక్టర్, జెసిలు క్షేత్రస్థాయిలో వెళ్లి వ్యవసాయ, రెవెన్యూ అధికారులకు సూచనలిచ్చారు. కానీ పలు కారణాలతో ఇ-క్రాప్ బుకింగ్‌లో అధికారులు లక్ష్యాలను చేరుకోలేకపోయారు. ఈ నేపథ్యంలో సెప్టెంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యాలను కేటాయించారు. ప్రధానంగా జిల్లాలో రైతులు ఎక్కువగా చిన్నచిన్న కమతాలు (విస్తీర్ణం) ఉన్న సర్వే నెంబర్లు అధికంగా ఉండటంతో ఈ ప్రక్రియ ఆలస్యమవుతూ వస్తోంది. ప్రతి సర్వే నెంబరు నమోదు చేసి రైతు వివరాలు, పంట సాగు నమోదుకు కష్టమవుతూ వస్తోంది. ఇ-క్రాప్ బుకింగ్‌లో విఎఎలతో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు వెళ్లి పంట వివరాలు నమోదు చేయాల్సి ఉంది. కాగా సాధారణ రెవెన్యూ విధులతో పాటు విఆర్‌ఒలు ఇ-క్రాప్ బుకింగ్‌లో పాలు పంచుకుంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కొన్ని గ్రామాల్లో భూమి రీసర్వే ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఇ-క్రాప్ బుకింగ్‌లో వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. సాంకేతిక సమస్యలు, సిబ్బంది లేమి వెరసి ఆలస్యమవుతోందని తెలుస్తోంది.

ఇ క్రాప్ నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది (ఫైల్ ఫొటో)

నెలాఖరు నాటికి ఇ-క్రాప్ నమోదు చేయాలి

ఈ నెలాఖరు నాటికి ఇ క్రాప్ నమోదు పూర్తి చేసేలా కార్యచరణ రూపొందించాము. ఇప్పటి వరకూ 57 శాతం ఇ-క్రాప్ నమోదు చేశారు. ఇ-క్రాప్ రైతులకు ప్రభుత్వ ఫలాలు సులభతరంగా అందజేసే అవకాశం ఉంది. రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి ఇ-క్రాప్ నమోదు చేస్తున్నారు. రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

-ఎస్.మాధవరావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు

మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వైద్య విద్య లాభాపేక్షతో నడిచే వ్యాపారంగా కాక ప్రభుత్వ బాధ్యతగా కొనసాగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఉమహేశ్వర రావు అన్నారు. ధవళేశ్వరం కాటన్ విగ్రహం వద్ద ఉన్న లక్ష్మీదాస్ భవన్‌లో బుధవారం సిపిఎం జిల్లా విస్తత సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటీకరణ వల్ల ఫీజులు పెరగడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు అవకాశాలు దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రభుత్వమే కొత్త మెడికల్ కాలేజీలు స్థాపించి, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ కాలేజీలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల ఏ వస్తువుల ధరలు ఎంత తగ్గాయో ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పన్నుల భారం వేసింది మోడీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల ధరల భారం తగ్గించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచని రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతు అసెంబ్లీలో బిల్లు ఆమోదించడం కార్మిక ద్రోహం అని విమర్శించారు. కార్మిక, ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని, పార్టీని బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ జిల్లాలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.పవన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జువ్వల రాంబాబు, తులసి, నాయకులు ఎస్ఎస్.మూర్తి, రామకృష్ణ, పూర్ణిమరాజు, సుందర్ బాబు, బేబీరాణి, టిఎస్.ప్రకాష్, సుబ్బారావు, సావిత్రి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నదుల దినోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ నదుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. నదుల ప్రాముఖ్యత, నాగరికతల అభివృద్ధిలో వాటి పాత్ర, సంరక్షణ అవసరంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ డాక్టర్ ఈసుబ్ బాషా షేక్, డాక్టర్ కె.అనూష, నాయబ్ సుబేదార్ పి.జగదీశన్, 18 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి కేడెట్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సహాయ ప్రధానాచార్యులు డాక్టర్ జి.చంద్రశేఖర్ ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. ఆయన నైల్ నాగరికత, టైగ్రిస్ నాగరికత, సింధు నాగరికత, గంగా నాగరికతల ప్రాధాన్యాన్ని విడివిడిగా వివరిస్తూ నదులు మానవ ఆరోగ్యం, వ్యవసాయం, వ్యాపారం, సంస్కృతి, ఆధ్యాత్మికత, నాగరికత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని గుర్తు చేశారు. నదులను భారతీయ సంస్కృతిలో తల్లులుగా పూజించారని, అవి మన జీవనాధారం అని ఆయన స్పష్టం చేశారు. అయితే నేటి కాలంలో కాలుష్యం, ఇసుక దోపిడీ, అడవుల నరికివేత, నీటి అధిక వినియోగం వంటి సమస్యలతో నదులు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ రాయబారులుగా మారి, రోజువారీ జీవితంలో పర్యావరణ స్నేహపూర్వక చర్యలను అనుసరించాలని పిలుపునిచ్చారు.

గెడ్డం శివకు పీస్ ఐకాన్ అవార్డు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని బుర్రిలంక చిరు సేవాసమితి అధ్యక్షుడు రక్తదాత గెడ్డం శివకు పీస్ ఐకాన్-2025 అవార్డు దక్కింది. గ్లోబల్ పీస్ డేను పురస్కరించుకొని గ్లోబల్ పీస్, కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జెఎన్‌టియు విసి ఛాంబర్‌లో బుధవారం పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ సిఎస్‌ఆర్‌కె ప్రసాద్ ద్వారా గెడ్డం శివ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా శివ గత 25 ఏళ్ల నుంచి చిరు సేవా సమితి ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. సమాజానికి శివ లాంటి యువకులు ఆదర్శనీయమని, ప్రపంచశాంతికి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి-గోపాలపురం

మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ పథకం ఎంతో దోహదపడుతుందని డాక్టర్ కె.నవీన్ అన్నారు. మంగళవారం మండలంలోని సంజీవపురం పంచాయతీ వద్ద స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ వైద్య శిబిలాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే బలమైన కుటుంబాలు సాధ్యమవుతాయన్నారు. మహిళలకు సంబంధించి పది రకాలు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. అనంతరం వరకు మందులు అందజేశారు. కిశోర బాలికలు, మహిళలకు , వద్దులకు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి సిబ్బంది ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహార పదార్థాలు మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

సిహెచ్‌సిలో 26న మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-కడియం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26న కడియం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రత్నమాధురి తెలిపారు. ఉదయం 8.30 గంటలకు శిబిరం ప్రారంభం అవుతుందని, ఈ క్యాంపులో ఎన్‌సిడి స్క్రీనింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణులు, మాతా శిశు సంరక్షణ, టీకాలు రక్తహీనతకు స్క్రీనింగ్, మానసిక పరిస్థితిపై స్క్రీనింగ్, మహిళల కోసం హెల్త్ చెకప్‌లు,ఉంటాయని, ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు 'బాధ్యత' సభ్యుల అభినందన

ప్రజాశక్తి-కడియం

చిన్నారులకు చెప్పులు కొనిపెట్టి మానవత్వం చాటిన ట్రాఫిక్ కానిస్టేబుల్ వెలిశెట్టి వెంకటరత్నంకు బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షుడు గిరజాల బాబు బుధవారం సత్కరించారు. ఇటీవల విజయవాడ పోరంకిలో నడిరోడ్డు మీద కాళ్లకు చెప్పుల్లేకుండా వెళుతున్న పిల్లలను చూసిఆయన చలించి వాళ్లకి వెంటనే చెప్పులు కొనిపెట్టి తన ఉదారతను చాటుకున్నారు. ఆయన చేసిన సేవ రాష్ట్రమంతటా వైరల్ అయింది. బాబు నేతత్వంలో బాధ్యతా సభ్యులు బుధవారం విజయవాడ కామయ్యతోపు జంక్షన్లో ట్రాఫిక్ నిర్వహణా విధుల్లో ఉన్న ఆయన్ని కలిసి అభినందించారు. పూల మొక్కలు, మెమెంటో బహూకరించి, ఆయన సేవలను ప్రశంసించారు.

జిల్లాలో పర్యాటకాభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పర్యాటకాభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో డిఆర్‌డిఎ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తత అవకాశాలు ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో, గోదావరి గట్టు పరిసరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలతో చర్చించి హోమ్ స్టేలను ప్రారంభించేందుకు ప్రోత్సహించాలన్నారు. పర్యాటకులు స్థానిక వంటకాలు, సాంప్రదాయ జీవనశైలి, కళలు, హస్తకళలను అనుభవించేలా వాతావరణం సృష్టిస్తే జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. ఒకప్పుడు ప్రాచుర్యం పొందిన స్థానిక కళలు, జానపద సంప్రదాయాలను గుర్తించి పుష్కరాల సందర్భంగా ప్రదర్శనలు, మార్కెటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తే కళాకారులకు స్థిరమైన ఆదాయం, కళలకు పునర్జీవం లభిస్తుందని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పథకం కింద సుమారు 2.35 లక్షల మందికి ప్రతి నెలా రూ.102 కోట్ల పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. స్త్రీనిధి పథకంలో 2025-26 లక్ష్యంగా రూ.212 కోట్ల రుణాలు మంజూరు చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకూ రూ.75 కోట్లు మంజూరు చేశామని వివరించారు. ఉన్నతి పథకం కింద ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి వారిలో సుస్థిరమైన జీవనోపాధి అవకాశాలు పెంచుతున్నామన్నారు. డ్రోన్ దీదీ పథకం కింద వ్యవసాయ అవసరాలకు డ్రోన్లను అందజేసి స్వయం సహాయక సంఘ మహిళలు టెక్నాలజీ ఆధారిత వ్యవసాయ సేవలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలోని 20 సంఘాలకు డ్రోన్లు అందించేందుకు ప్రతిపాదనలు పంపించామని పేర్కొన్నారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 15-59 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతున్నామని కలెక్టర్ అన్నారు. కడియం నర్సరీల నుంచి వచ్చే పూల వ్యర్థాలను వినియోగించి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసే దిశగా మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కీర్తి సూచించారు. జిల్లాలోని మహిళల ప్రతిభను ప్రోత్సహించేందుకు స్థానిక ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని, రానున్న పుష్కరాల సందర్భంలో పర్యాటకుల కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసే దిశగా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ పర్యాటకం, మహిళా సాధికారత, సంప్రదాయ కళల పునరుద్ధరణ కలసి అభివద్ధికి బాటలు వేస్తాయని కలెక్టర్ కీర్తి చేకూరి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి, ఎపిడి వై.సత్యంనాయుడు, డిపిఎంలు మారుతి, జనార్ధనరావు, సంపత్‌కుమార్, హేమంత్ పాల్గొన్నారు.

'స్వచ్ఛతాహి సేవ'లో నేడు ఘాట్ల క్లీనింగ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఘాట్లను శుభ్రపరచనున్నట్టు అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ తెలిపారు. ఆర్‌ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమ నిర్వహణపై నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్లో అన్ని శాఖల విభాగాధిపతులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇ-స్వచ్ఛత కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రతి రోజూ ఒక్కో థీమ్‌తో ముందుకు వెళుతుండగా.. నిర్ధేశించిన తేదీలలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాల నిర్వహణకు వివిధ శాఖల సమన్వయం ఎంతో ముఖ్యమని చెప్పారు. కావున ప్రజల భాగస్వామ్యంతో శ్రమదానాలు నిర్వహించి నగరంలోని అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఘాట్‌ల క్లీనింగ్‌కు పిలుపునిచ్చినట్లు అదనపు కమిషనర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ సహా ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థలు కార్యక్రమంలో పాల్గొంటారని.. కనుక 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్' నినాదంతో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇందుకు కావాల్సిన పరికరాలు, సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని విభాగాధిపతులకు సూచించారు. అనంతరం వార్డు సచివాలయ కార్యదర్శులకు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి.. కార్యక్రమ నిర్వహణ, తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, ఎంహెచ్‌ఒ వినూత్న, ఎస్‌ఇ రీటా, ఇఇ మదర్సా అలీ, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, సిఎంఎం రామలక్ష్మి, ఎసిసి నాగవల్లి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కమిషనర్ రామలింగేశ్వర్

సచివాలయ ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి - సీతానగరం

సచివాలయ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ బుధవారం సీతానగరం మండలంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎపి సచివాలయ ఉద్యోగుల జెఎసి పిలుపు మేరకు, ఎపి గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల రిబ్బన్లు ధరించి ఆందోళన కొనసాగించారు. ఉద్యోగులను వారి మాతృ శాఖలకు బదిలీ చేయాలని, జూనియర్ అసిస్టెంట్ స్కేల్ అమలు చేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ప్రభుత్వ సెలవు దినాలలో బలవంతపు పనులు అప్పగించవద్దని, ఇంటింటి పి4 సర్వే పేరుతో తమను వేధించకుండా ఆత్మగౌరవం కాపాడాలని డిమాండ్ చేశారు. జిల్లా కో-కన్వీనర్ పి.బాలరాజని మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను బాధ్యతగా నిర్వహిస్తూనే తమ ఆవేదనను నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం తమ ఆందోళనను గుర్తించిందని, చర్చలు జరపనుందని ఆమె తెలిపారు. అయినప్పటికీ, ఈ ఆందోళన సెప్టెంబర్ 26 వరకు కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

నిరసనలో పాల్గొన్న సచివాలయ ఉద్యోగులు

మ్యాజిక్ డ్రైన్ నిర్మాణంపై శిక్షణా తరగతులు

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని అచ్యుతాపురంలో మేజిక్ డ్రైన్ నిర్మాణంపై భుధవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపీచంద్ పాల్గొని తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, సీతారామరాజు, కాకినాడ జిల్లాల ఉపాధి హామీ పథకం సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బివి రామకృష్ణ, రామ్‌ప్రసాద్, సురేష్, ఎంపిడిఒలు గోవిందు, శివప్రసాద్, ఎపిఒ అప్పలరాజు, ఐదు జిల్లాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్‌తో విద్యార్థుల్లో సేవాభావం

ప్రజాశక్తి- కొవ్వూరు

విద్యార్థులకు సేవాభావం, సమాజం పట్ల భాధ్యత ఉండేలా వారికి ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎబిఎన్ అండ్ పిఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ తెలిపారు. కళాశాల విద్యార్థులు ఆరికిరేవులలో బుధవారం మొక్కలు నాటారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఆరికిరేవుల సెక్రటరీ జి.విమలాదేవి, సర్పంచ్ మట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ మల్లిపూడి వెంకట రావు, అరికిరేవుల సొసైటీ అధ్యక్షుడు చావా శ్రీనివాస్ మాట్లాడారు. ఎబిఎన్ కళాశాలలో నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత తమపై ఉందన్నారు. సచివాలయంలో నాటిన మొక్కల సంరక్షణ తను తీసుకుంటామని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.రవీంద్ర, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకట్రావు పుట్టినరోజు

ప్రజాశక్తి -కొవ్వూరు

వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పుట్టినరోజు వేడుకలను బుధవారం కొవ్వూరులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, అభిమానులు మధ్య భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంచారు. నియోజకవర్గం నలుమూలల నుంచీ వచ్చిన పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, అభిమానులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు వెంపాటి సురేష్, టౌన్ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి అన్నవరం, నాయకులు ఉప్పులూరి సూరిబాబు, సుంకర సత్యనారాయణ, కంఠమని రమేష్‌బాబు, లంకసాని సూర్య ప్రకాష్ రావు, జుట్ట ఏడుకొండలు, తోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విలేకరి గాబ్రియేల్ కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-గోపాలపురం

ఇటీవల మరణించిన పాత్రికేయుడు తిగిరిపల్లి గాబ్రియల్ కుటుంబానికి విలేకరులు రూ.55 వేల సాయం అందజేశారు. ఆయన కుటుంబానికి తామంతా అండగా ఉంటామని వారో భరోసా సిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆబోతు అనిల్, హరికృష్ణ, కొడమంచిలి మాణిక్యం, దాసరి రామారావు, సిర్రా కృపారావు, జానపాటి రత్నకిషోర్, దాసరి ఠాగూర్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గోపాలపురం

గ్రామీణ పల్లె ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ పి.మనోహర్ సూచించారు. బుధవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం శాఖ ఆధ్వర్యంలో వాదాలకుంటలో ఆశ్రమమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అధ్యక్షతన ఈ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మనోహర్ మాట్లాడుతూ మానవత విద్య, వైద్యం, ప్రజారోగ్యం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఈ సేవా కార్యక్రమాలను ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మానవత విలువలు మరింత పెంపొందించు కోవాలన్నారు. మండల శాఖ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం మానవత మండల చైర్మన్ రాంబాబు, అధ్యక్షుడు రాపాక ఫణి కిషోర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత ధ్యేయమని అన్నారు. వెదుళ్లకుంట గ్రామానికి చెందిన జ్యేష్ఠ జ్ఞానేశ్ చౌదరి గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ ఈ క్యాంపులో స్వచ్ఛందంగా ఉచిత సేవలు అందించారు. మండల మానవత యూనిట్ తరఫున వీరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ మనోహర్

అంబేడ్కర్ జీవిత చరిత్రపై 26న నాటక ప్రదర్శన

ప్రజాశక్తి - సీతానగరం

డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ జీవితం ఆధారంగా రూపొందించిన సంఘం శరణం గచ్ఛామి నాటకాన్ని సెప్టెంబర్ 26న ముగ్గళ్ళలో ప్రదర్శించనున్నారు. ఇనుగంటివారిపేట, ముగ్గళ్ళ గ్రామాలకు చెందిన బుద్ధవనం లైబ్రరీ టీమ్, అంబేడ్కర్ యూత్ ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు బుద్ధవనం లైబ్రరీ అధ్యక్షుడు గుడిసే వనరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, నిమ్నజాతుల హక్కుల కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచన వంటి అంశాలను ఈ నాటకంలో చూపిస్తారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దృశ్య కావ్యంలా ఉండే ఈ ప్రదర్శన ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేస్తుందన్నారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ ద్వారా ఇప్పటికే 800 ప్రదర్శనలు పూర్తి చేసుకున్న ఈ నాటకం, ఇప్పుడు సినిమా తరహాలో ముగ్గళ్ళలో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ నాటకం సెప్టెంబర్ 26న సాయంత్రం 6 గంటలకు ముగ్గళ్లలోనిఅంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద గల వాలీబాల్ గ్రౌండ్‌లో ప్రదర్శిస్తారని తెలిపారు. ప్రజలందరూ హాజరై అంబేడ్కర్ జీవితాన్ని తెలుసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. మరింత సమాచారం కోసం గోసాల రాజ్ కుమార్ (9966659208)ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇనుగంటివారి పేట, ముగ్గళ్ళ గ్రామాల బుద్ధవనం లైబ్రరీ టీమ్, అంబేడ్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఇద్దరిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు

ప్రజాశక్తి - సీతానగరం

కులం పేరుతో దూషించి, దాడి చేసిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులపై సీతానగరం పోలీసులు కేసు నమోదు చేశారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన మానుపాటి దుర్గాప్రసాద్ ఈ నెల 3న గ్రామంలో బూరలు వారి గుడి దగ్గర నిలబడి ఉండగా అదే గ్రామానికి చెందిన సిద్దా కోటేశ్, సూరి లక్ష్మణ్ గతంలో ఉన్న కక్షలతో దుర్గాప్రసాద్, ఆయన భార్యను కులం పేరుతో దూషించారు. విషయం తెలుసుకున్న దుర్గాప్రసాద్ భార్య, తల్లి అక్కడికి వచ్చి ఘర్షణను నివా రించేందుకు ప్రయత్నించడగా వారిపై నిందితులు దాడి చేసినట్టు దుర్గాప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు.

గాజు సీసాతో దాడి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామంలో ఒక వ్యక్తిపై గాజు సీసాతో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కొడవలి గ్రామానికి చెందిన బుర్ర రామచంద్ర పంచాయతీ కార్యాలయం వద్ద ఉండగా పాత కక్షల నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన తాటిపర్తి అప్పారావు అతనిపై గాజు సీసాతో దాడి చేశాడు. ఈ దాడిలో రామచంద్ర తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి 216లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని సీతారామపురం బైపాస్‌లోని పెట్రోల్ బంక్ వద్ద రాజోలు నుంచి వస్తున్న డి.వెంకట దుర్గాప్రసాద్, తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ పెదవలసలకు చెందిన పి.వీరబాబు మోటారుసైకిళ్లపై కాకినాడ వైపు వెళ్తూ ఒకరికొకరు బలంగా ఢీ కొట్టుకున్నారు. అదే సమయంలో గాడిమొగ రోడ్డు నుంచి బైపాస్‌కి వస్తున్న బొలోరో వాహనం కిందికి ఒక బైక్ దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకూ బలమైన గాయాలయ్యాయి. గాయాలైన యువకులను కాకినాడ ప్రభత్వాసుపత్రికి తరలించారు. కేసును కోరంగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అరటి నార యూనిట్లతో ఉపాధి

జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

అరటి ఫైబర్ యూనిట్లు స్థాపించి పర్యావరణ అనుకూల ఉత్పత్తులు తయారీ ద్వారా స్థానిక ప్రజానీకానికి జీవనోపాదులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఉద్యాన, పరిశ్రమల కేంద్రం అధికారులను ఆదేశించారు బుధవారం డాక్టర్‌బిఆర్.అంబేద్కర్‌కోనసీమ జిల్లా కలెక్టర్ రాజమహేంద్రవ రంలో అరటి నార ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను సందర్శించి, అరటి నార ఆధారిత చేతివత్తి ఉత్పత్తుల తయారీ ప్రక్రియను స్వయంగా ఉద్యాన అధికారి బివి.రమణతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి రమణ ప్రాజెక్టు గురించికలెక్టర్ వారికి వివరిస్తూ రావులపాలెం మండలంలో అరటి నార సేకరణ జరుగుతోందన్నారు. సేకరించిన నార ద్వారా రాజమహేంద్రవ రంలో చేతివృత్తి ఉత్పత్తుల తయారీ జరుగుతోందన్నారు. స్థానికం గా అరటి సాగు అవుతున్న రావులపాలెం ప్రాంతంలో అరటి నార ఉత్పత్తి ద్వారా రైతులకు అదనపు ఆదాయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ స్థాయిలో చిన్న చిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశాలను అరటి ఫైబర్ పరిశ్రమ సృష్టించగలదన్నారు. కోనసీమ జిల్లాలో సుమారు 24వేల ఎకరాలలో అరటి సాగు జరుగుతోందన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం కిలో నారా ధర సుమారు రూ.200 ఉండటంతో, రైతులకు ఒక ఎకరానికి రూ.32 వేల నుంచి రూ.40వేల వరకు అదనపు ఆదాయం లభి స్తుంద న్నారు.అదనంగా, ఒక ఎకరం నుంచి లభించే 8-10 టన్నుల వ్యర్థాన్ని పశువుల ఎరువుతో కలిపి నాణ్యమైన వర్మీకంపోస్ట్ తయారు చేయవచ్చునన్నారు.పొటాష్ అధికంగా ఉండే ఈ వర్మీ కంపోస్ట్ తయారీ సేంద్రీయ వ్యవ సాయానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతులు ఈ వర్మికంపోస్ట్‌ను తమ సొంత పొలాలలో ఉపయోగించ డం ద్వారా సాగులో పెట్టు బడి ఖర్చులను తగ్గించుకోవచ్చునన్నారు. లేదా దానిని విక్రయించడం ద్వారా రూ.50 వేల వరకు అదనపు ఆదాయం పొంద వచ్చునన్నారు.ఈ విధంగా, అరటి బొందలను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా కోనసీమ జిల్లా రైతులకు గణనీయ మైన ఆర్థిక లాభాలను ఆర్జించడమే కాకుండా గ్రామీణ స్థాయిలో అనేకమందికి ఉపాధి అవకాశాలు గణనీయంగా లభిస్తాయన్నారు. ఈ సందర్భన కలెక్టర్ రావులపాలెంలో అరటి నార సేకరణలో మరియు రాజమహేంద్రవరంలో చేతివత్తి ఉత్ప త్తుల తయారీలో నిమగ్న మైన యూనిట్ స్థాపకురాలు కృష్ణవేణినికి సంబంధించి వారి ప్రయత్నాలను కలెక్టర్ ప్రశంసించారు.అరటి నార సేకరణ యొక్క ప్రయోజనాలు తెలుపుతూ జనపనార కంటే 1.5 రెట్లు ఎక్కువ బలం కలిగినదని, వ్యర్థాలు లేని పర్యావరణ అనుకూల ప్రక్రియనీ కనీస యంత్రాలు కొద్దిపాటి నైపు ణ్యం కలిగిన కార్మికులు అవసరమన్నారు. జీవ అవక్షేపణ ఉత్పత్తుల తయారీ వ్యవసాయ జీవ వ్యర్థాల తయారీ, అధిక ఎగుమతి సామర్థ్యం కలిగిన కుటీర పరిశ్రమలకు అనువైనదన్నారు.తక్కువ పెట్టుబడి, త్వరిత లాభాలు కలిగి ఉన్న పరిశ్రమన్నారు .

అరటి నార ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

పిఎసిఎస్ మహాజన సభ

ప్రజాశక్తి - ఐ.పోలవరం

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వజన మహాసభ ఎదుర్లంక, ఐ.పోలవరం, కొమరగిరి సొసైటీ కార్యాలయం వద్ద బుధవారం జరిగింది.సి.ఇ.ఒ ఎస్.ప్రసాదరావు, జి.ఆంజనేయులు, కె.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో డిసిసిబి మేనేజర్ జిబి.మనోహర్, సూపర్‌వైజర్ ఎస్‌వి.శ్రీరామ్ కుమార్, సొసైటీ ఛైర్మన్లు ముదునూరి సత్యనారాయణరాజు, కాకర్లపూడి వెంకట రాయపరాజు, పెన్మెత్స వెంకటరాజు సమక్షంలో సభ నిర్వహించారు. గ్రామంలో ఉన్న రైతులు పాల్గొన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. రుణాలు, ఇతర వ్యాపార కార్యకలాపాలు సంబందించిన విషయాలు గురించి సభలో చర్చించారు. ౖతుల సమస్యల పరిష్కారంకు అన్ని విధాలుగా సహాయ పడతామని ఛైర్మన్లు రైతులకు భరోసా ఇచ్చారు కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, కాకర్లపూడి రాజేష్, గంజా వెంకట రమణ, పి.వెంకట్రావు, రాయపురెడ్డి స్వామినాయుడు, చోడిశెట్టి వీరబాబు, మద్దిరెడ్డి కుమార్,బొంతు ప్రసాద్, వాసంశెట్టి సోమేశ్వరరావు, కోలా రామారావు, రైతులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - మామిడికుదురు

ఆదుర్రులో రావిలంక నుంచి మగటపల్లి అరుంధతిపేట వరకు ఎంపి నిధులు రూ.49.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ బళ్ళ శ్రీనివాసరావు బుధవారం శంకుసాపన చేశారు. శివారు ప్రాంతమైన ఎస్‌సి ఏరియా రోడ్డుకు మోక్షం కలగడంతో ఈ ప్రాంత వాసు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ పినిశెట్టి రామచంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి బివివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

ద్రాక్షారామంలో విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

దసరా సెలవులలో ఒకేషనల్ విద్యలో భాగంగా విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణ అందిస్తున్నారు. ద్రాక్షారామ జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పి.శేఖర్ సూచనల మేరకు విద్యార్థులు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో కంప్యూటర్‌పై అవగాహన, జిరాక్స్ వినియోగం, ఇంటర్నెట్ బ్రౌజింగ్, కంప్యూటర్ రిపేర్ వర్క్‌షాప్‌లు వంటి ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు రోజువారీ జీవితంలో అవసరమయ్యే డిజిటల్నైపుణ్యాలను ఆచరణాత్మకంగా నేర్చుకునేందుకు కార్యక్రమాన్ని పాఠశాల ఐటీ ఉపాధ్యాయుడు రాజశేఖర్ సమన్వయం చేశారు.. ఒకేషనల్ కోఆర్డినేటర్ కె.రమేష్, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ గణేష్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్‌నాలెడ్జ్‌తో పాటు ఉపాధి అవకాశాలకు ఉపయో గపడే నైపుణ్యాలను సంపాదించుకోవడం ప్రధాన లక్ష్యంగా కొనసాగుతుందన్నారు. ఈ తరహా కార్య క్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, భవిష్యత్తు వత్తి జీవితానికి బలమైన పునాది వేస్తాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వివరించారు.

తాళ్లపొలంలో న్యాయ అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని తాళ్లపొలం గ్రామంలో రామాలయం సెంటర్ వద్ద న్యాయ అవగాహనా సదస్సు బుధవారం నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరావు , మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్మన్ ఆదేశాలతో జరిగిన న్యాయ అవగాహన సదస్సు లో మధ్యవర్తిత్వం, చట్టము ప్రామిసరీ నోటు, ఖాళీ ప్రామిసరీ నోట్లపై సంత కాలు పెట్టరాదని , జాగతి పథకము పోక్సో యాక్ట్ , మనోవర్తి కేసులు వివరములు కొన్ని చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదులు దోమలపాటి సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు పంపన ఏడుకొండలు వైస్ ప్రెసిడెంట్ వల్లు శివ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్‌ను కలిసిన పలువురు నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్‌ని బుధవారం పలువురు నాయకులు బుధవారం కలిశారు. పలు అంశాలపై ఆయనతో మాట్లాడారు. **మండపేట:** ఇటీవల రాష్ట్ర వైసిపి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ నాయకులు కర్రి పాపా రాయుడు బుధవారం తాడేపల్లిలో మాజీ సిఎం వైఎస్.జగన్‌ను కలిశారు. పాపారాయుడు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పార్టీ పరిస్థితి జగన్‌కు వివరించానన్నారు.. అనంతరం జగన్‌ను దుశ్శాలువాలతో సత్కరించారు. జగన్‌ను కలిసిన వారిలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రామచంద్రపురం వైసిపి ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ లు ఉన్నారు. **మామిడికుదురు:** మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్‌ని తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పి.గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్‌ను శాలువా కప్పి సత్కరించారు. ఆయనతో పలు అంశాలపై శ్రీనివాసరావు చర్చించారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - కాకినాడ

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలను వర్తింప చేయాలని సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో మంత్రి లోకేష్ చేసిన ప్రకటన ఆధారంగా మున్సిపల్ అవుట్ సోర్సింగ్, శానిటేషన్ వర్కర్స్‌కి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలన్నారు. జిఒ నెం 26 పేజీ 4లో పేరా జిలో ఉన్నట్లుగా శానిటేషన్ వర్కర్స్‌కి, గ్రామీణ ప్రాంతాలలో రూ.10 వేల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలు లోపు జీతం కలిగిన వారికి తల్లికి వందనం అమలు చేయవచ్చని ఉందన్నారు. దీనిపై కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్లకు లేఖ రాశారని గుర్తు చేశారు. అయితే కాకినాడ నగర పాలక సంస్థ అధికారులు వర్తించదని చెప్పారని, కలెక్టర్ సైతం రూ.12 వేలు లోపు జీతం కలిగిన వారికి తల్లికి వందనం వర్తిస్తుందని చెప్పారన్నారు. మంగళవారం శాసనమండలిలో మంత్రి లోకేష్ జీతంతో నిమిత్తం లేకుండా శానిటేషన్ వర్కర్స్‌కి తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. కావున మంత్రి లోకేష్ ప్రకటన ప్రకారం కలెక్టర్ జోక్యం చేసుకుని మున్సిపల్ అవుట్ సోర్సింగ్ శానిటేషన్ వర్కర్స్‌కి తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - రావులపాలెం

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఒజి సినిమా విడుదల సందర్భంగా అభిమానులు థియేటర్ యాజమాన్యాలు సహకరించాలని, నిబంధ నలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని రావుల పాలెం టౌన్ సిఐ ఎం.శేఖర్‌బాబు కోరారు. బుధవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికే యులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభిమానులు మోటార్ సైకిల్ సైలెన్సర్లు తీసి మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, మద్యం తాగి వాహనాలు నడపడం వంటివి చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా విడుదల సందర్భంగా అభిమానులు ఇతరులకు ఇబ్బందులు కలుగచేయరాదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ చంటి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండపేట ఐసిడిఎస్ పరిధిలోని వడ్లమూరు గ్రామంలో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. సర్పంచ్ చుండ్రు మంగాయమ్మ, ప్రాజెక్ట్ అధికారిణి యు.పూర్ణిమ ఆదేశాల మేరకు పోషణ మాసం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఐ.మాణిక్యం, గజ్జరపు వీర అపర్ణ, గర్భిణులు, బాలింతలు, తల్లులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

8వ వార్డులో నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో నిర్మిస్తున్న సిసి డ్రెయిన్ నిర్మాణ పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిపిఎస్ గ్రాంట్ రూ.4.10లక్షలతో డ్రైన్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్,కొడమంచిలి భాస్కరరావు,దార్ల అబ్రహం, తాతపూడి సురేష్,పోలమాల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. కాకినాడ
O.S.No.41/2025
Between:-
శ్రీ సిద్ది వినాయక భక్తజన సేవా సంఘం Rep by its ప్రెసిడెంట్, పిల్లి వెంకటరమణ S/o. నాగన్న, పాతగైగొలుపాడు, రమణయ్యపేట, కాకినాడరూరల్ ...వాది
మరియు
మున్నంగి ఆల్ రీడ్స్&. వగైరాలు ...ప్రతివాదులు
టు.3వ ప్రతివాది మున్నంగి ప్రవీణ్ కుమార్ S/o. కాసులు, పోలీస్ కానిస్టేబుల్, డోర్‌నెం.3-78/2, పాతగైగొలుపాడు గ్రామం, రమణయ్యపేట పంచాయితీ, కాకినాడ రూరల్ మండలం,కాకినాడ జిల్లా.
పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.08-10-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
చేబ్రోలు కనకాచారి
అడ్వకేట్, డో.నెం.3-163
పాతగైగులపాడు,కాకినాడ
సెల్.9948599037

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. కాకినాడ
I.A.No.15/2025 in O.S.No.41/2025
Between:-
శ్రీ సిద్ది వినాయక భక్తజన సేవా సంఘం Rep by its ప్రెసిడెంట్, పిల్లి వెంకటరమణ S/o. నాగన్న, పాతగైగొలుపాడు, రమణయ్యపేట, కాకినాడరూరల్ ...పిటీషనర్/ప్రతివాది
మరియు
మున్నంగి ఆల్ రీడ్స్&. వగైరాలు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు.3వ రెస్పాండెంటు మున్నంగి ప్రవీణ్ కుమార్ S/o. కాసులు, పోలీస్ కానిస్టేబుల్, డోర్‌నెం.3-78/2, పాతగైగొలుపాడు గ్రామం, రమణయ్యపేట పంచాయితీ, కాకినాడ రూరల్ మండలం,కాకినాడ జిల్లా.
పై నెంబరు పిటిషన్ లో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.08-10-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
చేబ్రోలు కనకాచారి
అడ్వకేట్, డో.నెం.3-163
పాతగైగులపాడు,కాకినాడ
సెల్.9948599037

వేలం ప్రకటన
In the Court of the 1st Addl. Senior Civil Judge, Rajamahendravaram
E.P. No. 69/2016
O.S. No. 106/2016
Between:
Akella Srinivasa Rao, S/o. Venkata Sastry (late), Hindu, aged 57 years, resident of D.No. 16-2-2/F, Flat No.401, Sai Valaya Kiran Apartments, L.B.Sastry Street, Sriram Nagar, Rajamahendravaram, Rajamahendravaram JCJ. ..DHr
AND
1. Mallidi Leelavathi, W/o. M.V.Rama Reddy (late), Hindu, aged 39 years, resident of H.No. 10-1/18, High School Road, Kutukuluru, Ramachandrapuram JCJ.
2. Mallidi Naga Sivani, D/o. M.V.Rama Reddy (late), Hindu, aged 21 years, H.No. 10-1/18, High School Road, Kutukuluru, Ramachandrapuram JCJ. ...1, 2 JDrs
పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr's తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 08-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.
వేలం ఆస్తి వివరములు
East Godavari District, Rayavaram Mandal, Ramachandrapuram Sub - Registry, VEdurupaka, Rayavaram Village, Block No.7, D.No. 7-198 on Eastern side of tiled house of vacant site is an extent of 315.1/4 sq.yards undivided and unspecified square yards of vacant site and bounded by:
EAST: Panchayath Lavatories - 69.06. **WEST:** Tiled house of Padala Satyanarayana - 60.00. **NORTH:** Panta Bodhi - 41.00. **SOUTH:** Common path way - 41.00.
Within the above boundaries an extent of 315.1/4 square yards undivided and unspecified square yards of site with all easementary rights.
DHr విలువ: రూ. 80,000-00
అమీనా విలువ: రూ. 5,25,000-00
మార్కెట్ విలువ: రూ. 3,78,600-00
JDr విలువ: ఇవ్వలేదు
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
యిన్నమూరి బాలసుబ్రహ్మణ్యం
అడ్వకేట్, అజంతా హోటల్ దగ్గర మెయిన్‌రోడ్డు, కోటగుమ్మం
రాజమండ్రి, సెల్: 9700845909

వేలం ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియరు సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. No. 112/2022 in O.S. No. 739/2020
Between:
నందికోళ్ల రాంబాబు ...DHr
AND
కోసూరి వెంకట సోభనాద్రిచార్యులు ...JDr
పై నెంబరు అమలు గ్రంధములో DHr కి రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కోర్టు వారి యిస్తిహారు షరతులకు లోబడి **ది. 06-10-2025 తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ నుండి వేలం కాబడును.** ఆసక్తి గలవారు పై కోర్టు వారి ఎదుట హాజరయి పాడుకొనవచ్చును. వివరముల కొరకు పై శ్రీ కోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.
షెడ్యూలు
అయిటం నెం-1: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయతీ ఏరియా, కుయ్యేరు గ్రామం, 5వ బ్లాకు డోరు నెం. 5-131 పెంకుటి యిల్లు దక్షిణం వైపు భాగంకు హద్దులు.
తూర్పు: 33'-00 అడుగులు - నందికోళ్ల శ్రీను గారి తాలూకు యింటి గోడ. **పడమర:** 33'-00 అడుగులు - 2వ ప్రతి కొంత మేర, 3 అడుగుల రోడ్డు కొంత మేర. **ఉత్తరం:** 38'-00 అడుగులు - బి మార్కుగల గల యింటి వాటా. **దక్షిణం:** 38'-00 అడుగులు - వేణుగోపాలస్వామి గుడి గోడ.
సదరు హద్దులు మధ్యస్థమైన *139.33* చ॥గ॥ లేక *117.04* మీటర్లులో గల బంగ్లా యిల్లు, యావత్తు యీజిమెంటు హక్కులు, తలుపుతు, ద్వారబంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు వగైరాలతో...
అయిటం నెం-2: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయతి ఏరియా, కుయ్యేరు గ్రామం తాలూకు 5వ బ్లాకు డోరు నెం. 5-131 పెంకుటి యిల్లు పడమర వైపు భాగంకు హద్దులు.
తూర్పు: 13'-00 అడుగులు - బి మార్కు షేరు కొంత, 2వ ప్రతి తాలూకు డాబా యింటి పార్టు. **పడమర:** 13'-00 అడుగులు - పంచాయతి ఆర్‌సిసి సిమెంటు రోడ్డు. **ఉత్తరం:** 17'-00 అడుగులు - 3 అడుగుల జాయింటు దారి మార్గం. **దక్షిణం:** 17'-00 అడుగులు - కమ్యూనిటీ హాలు.
సదరు హద్దులు మధ్యస్థమైన 24.55 చ॥గ॥ లేక 20.62 మీటర్లు స్థలం, ఆర్‌సిసి డాబాలో భాగం, తలుపులు, ద్వార బంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు, యావత్తు యీజిమెంటు హక్కులుతో సహా.
DHr Value: Rs. 10,00,000/-
Amin Value: Rs. 11,14,640/-
JDr Value: not given
ఆర్.ఎస్.కృష్ణారావు
పి.శ్రీనివాసరావు
కాకినాడ అడ్వకేట్లు, కాకినాడ
22-9-25 సెల్: 8008512207

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
F.D.P.No.12/2025 in O.S.No.682/2018
Between:
1) Choday Ratnarani
2) Choday Pramila (Plaintiffs 1 & 2 rep. by GPA holder 3rd Plaintiff i.e., Choday Apparao)
3) Choday Apparao
4) Choday Venkata Ratnam (died)
5) Choday Apparao
Proposed 5th Petitioner is the legal heir of deceased 4th Petitioner...Petitioners/Plaintiffs
and
1) Kota Naga Kumar (died)
2) Kota Karthik
3) Kota Swetha
(Defendants 2 & 3 are legal heirs of deceased 1st defendant as per orders in I.A.No.233/2022, dt. 19-12-2022)
...Respondents/Defendants
To: Respondents/Defendants:
1) Kota Naga Kumar (Late)
2) Kota Karthik, S/o. (Late) Naga Kumar, Lecturer, C/o. The Principal, Koneru Lakshmaiah Engineering College, Vijayawada
3) Kota Swetha, D/o. (Late) Naga Kumar, Employee, C/o. Kota Karthik, R/o. Flat No.D-3, 3rd Floor, Ratnanjali Towers, Nookalamma Temple Street, Ramaraopeta, Kakinada.
పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో F.D.P.No.12/2025లో 2 & 3వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **07-10-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
F.D.P.No.12/2025, I.A.No.260/2025 in O.S.No.682/2018
Between:
1) Choday Ratnarani
2) Choday Pramila (Plaintiffs 1 & 2 rep. by GPA holder 3rd Plaintiff i.e., Choday Apparao)
3) Choday Apparao
4) Choday Venkata Ratnam (died)
5) Choday Apparao
Proposed 5th Petitioner is the legal heir of deceased 4th Petitioner...Petitioners/Plaintiffs
and
1) Kota Naga Kumar (died)
2) Kota Karthik
3) Kota Swetha
(Defendants 2 & 3 are legal heirs of deceased 1st defendant as per orders in I.A.No.233/2022, dt. 19-12-2022)
...Respondents/Defendants
To: Respondents/Defendants:
1) Kota Naga Kumar (Late)
2) Kota Karthik, S/o. (Late) Naga Kumar, Lecturer, C/o. The Principal, Koneru Lakshmaiah Engineering College, Vijayawada
3) Kota Swetha, D/o. (Late) Naga Kumar, Employee, C/o. Kota Karthik, R/o. Flat No. D-3, 3rd Floor, Ratnanjali Towers, Nookalamma Temple Street, Ramaraopeta, Kakinada.
పై నెంబరు దావా గ్రంథంలో I.A.No.260/2025గా గల L.R. Petitionలో 2 & 3వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**07-10-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

మహారాజశ్రీ కాకనాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P.No.84 of 2025
(PETITION FILED UNDER THE GUARDIAN AND WARDS ACT 1890 FOR MINOR PULLA MOKSHAGNA)
Between:-
పుల్లా లక్ష్మీ నాగ ప్రసన్న,భర్త.పుల్లా మణికంఠ, తండ్రి. సొంద్రు కాశి విశ్వేశ్వరరావు, వయస్సు 30సం॥లు, గృహిణి,డోర్‌నెం. 3-283/1, నియర్ రామాలయం, సర్పవరం గ్రామం, కాకినాడ రూరల్ మండల్, కాకినాడ ...పిటీషనర్
మరియు
నిల్ ...రెస్పాండెంట్లు
పై నెంబర్ కేసులో పిటిషనర్ గారి కుమారై పుల్లా మోక్షజ్ఞ మైనర్ అయినందున పిటిషనర్ గార్డియన్ అయ్యి ఉండి సదరు మైనరు యొక్క చదువు మరియు ఇతర ఖర్చులు నిమిత్తం మైనర్ పేరున గల దిగువ షెడ్యూల్ ఆస్తిని అమ్ముట కొరకు పై కోర్టు లో పర్మిషన్ కొరకు పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి విక్రయం గురించి ఎవ్వరికైనను ఏ విధమైన ఆక్షేపణలు ఉన్నయెడల **ది.23-10-2025** తేదీన ఉదయం **10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగ తెలియజే యడమైనది.
షెడ్యూలు పూర్వం తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్ రిజిస్ట్రారులో చేరిన సర్పవరం గ్రామ పంచాయితీకి చెందిన, సర్పవరం గ్రామం తాలూకు, సర్వేనెం.28రులో గల చ.గ.65 లు లేక 54.6 చ.మీ.లు నివేశ స్థలము అందుల డోరునెం. 3-283/2 రు గల ఆర్.సి.సి.రూఫ్ డాబా ఇంటికి కొలతలు హద్దులు వివరం.
తూర్పు : అ17అం0లు లేక 5.18మీ వీరంరెడ్డి కనకలక్ష్మి గారి మేడ భవంతి, **పడమర :** అ17 అం 0 లు లేక 5.18మీ పంతం వీరబాబు గారి చర్చి, **ఉత్తరం :** అ34 అం3లు లేక 10.44 మీ రాజవీధిలోనికి పోవుటకు అ.5 లు వెడల్పు గల దారి మార్గము, **దక్షిణం :** అ34 అం 3 లు లేక 10.44 మీ పంతం వీరబాబు గారి తాలూకు వృద్ధుల ఆశ్రమం
సదరు హద్దులు కొలతలు మధ్యస్థమయిన చ.గ.65లు లేక 54.6 చ.మీ.లు నివేశన స్థలము అందుల ఆర్.సి.సి. రూఫ్ డాబాయిల్లు సమస్త యిజిమెంటు హక్కులుతో సర్వం సహ
నరహరిశెట్టి రవికృష్ణ
దూళ్ల మల్లేశ్వరరావు, అడ్వకేట్స్,
డోర్‌నెం. 35-4-1,దేవాలయం వీధి
కాకినాడ,సెల్. 9010177599

ప్రపంచ శాంతి అందరి బాధ్యత

ప్రజాశక్తి - కాకినాడ

ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి కోసం అహర్నిశలు కృషి చేయాలని జెఎన్‌టియుకె ఉప కులపతి ప్రొఫెసర్ సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ అన్నారు. బుధవారం గ్లోబల్ పీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీస్ ఐకాన్ 2025 అవార్డు కార్యక్రమం విసి ఛాంబర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా అశాంతి నెలకొని ఉందన్నారు. ఇందుకు మనుషుల్లో మానవత్వం లోపించడమే ప్రధాన కారణమ న్నారు. మానవత్వం మరిచిపోతే వినాశనం పెరిగిపోతుందని, తద్వారా అశాంతి నెలకొం టుందన్నారు. ప్రజలంతా శాంతి సమాధానంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. గ్లోబల్ పీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజా మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం పాటుపడిన వారిని గుర్తించి వారిని సత్కరించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ తురగా సూర్యారావు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని శాంతమూల గ్రామంలో రూ.28 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైప్ లైన్ నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాంతమూల నుంచి మంజేరు వంతెన వరకు రూ.25 లక్షలు, పటవల గ్రామంలో పైపులైన్ నిమిత్తం మరో రూ.3 లక్షలను మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించినట్లు ఎంపిపి తెలిపారు ఈ పైపులైన్ నిర్మాణం ద్వారా పటవల గ్రామానికి అవసరమైన తాగునీరు సరఫరా అవుతుం దన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు భజన సత్తిబాబు, మంజేరు డిసి వైస్ ఛైర్మన్ కొత్తూరు కాశీశ్వరుడు పాల్గొన్నారు.

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అమూల్య

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

టిడిపి రాజోలు నియోజకవర్గ నూతన ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య బుధవారం అంతర్వేది శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయానికి విచ్చేశారు. లక్ష్మీ నరసింహస్వామి వారికి ఆమె పూజలు నిర్వహించారు. ఆమెకు పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అమూల్య మొదటిసారి మండలానికి రావడంతో పార్టీ కార్యకర్తలంతా హాజరయ్యారు. శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం ఆమె మండలపార్టీ నాయకులతో మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కషి చేస్తాన్నాని ఆమె తెలిపారు. రాజోలు మండలాధ్యక్షురాలు కడలి శ్రీలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ కేతా వెంకటలక్ష్మి, ఆర్‌అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, సాంస్కృతిక నాటక కళరంగం డైరెక్టర్ బందెల పద్మ, నాయకులు భూపతిరాజు సాయిబాబు రాజు, టి.ఆచార్యులు, విజయ్, కాకి లక్షణ్ పాల్గొన్నారు.

ఎరువుల షాపులు, సొసైటీల్లో తనిఖీ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామంలో పలు ఎరువుల దుకాణాలు, సొసైటీల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు జి.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి జె.లక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. నాణ్యత పరీక్ష కోసం నాలుగు శాంపిల్స్‌ను సేకరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ డి.శ్రీను, సిఇఒ వీర్రాజు, ఎఇఒ చంద్రమౌళి పాల్గొన్నారు.

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగ బుధవారం పలుచోట్ల మహిళలకు వైద్యశిబిరాలు నిర్వహంచారు. వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని పలు సూచనలు చేశారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. **ఆలమూరు:** మహిళలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ఎన్ఎస్ఎ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ ఎన్,లక్ష్మీ స్నేహ, డాక్టర్ డి.సాయికిషోర్ అన్నారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పిహెచ్‌సిల పరిధిలోని మడికి శివారు చిలకలపాడు, జొన్నాడ గ్రామాల్లో వారి ఆధ్వర్యంలో బుధవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు ఎఎంసి ఛైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, దొండపాటి సుబ్బరాజు, కొత్తపల్లి కష్ణ, పాలూరి బుల్లబ్బాయి, ఈదల రమేష్, కొత్తపల్లి నగేష్, పెనుమాక నరేష్. వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** బండారులంక గ్రామంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మెడికల్ క్యాంపు గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిం చారు. సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపచ్చని చెప్పారు. స్థానిక మహిళలకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి చింతా శంకరమూర్తి, పెనుమాల ఏడుకొండలు, కొండ రాజు, కాసిన బాబి, చింతపట్ల మోహన, మల్లవరపు ఏడుకొండలు, వాసా భీమశంకర, గ్రామ కార్యదర్శి కె.శ్రీనివాస్, వైద్య అధికారులు డాక్టర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ఆధునిక వైద్యం, వ్యాధులు పట్ల మహిళలంతా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వి.స్వాతి భవాని అన్నారు. ఓదురులో ఏర్పాటుచేసిన ఆరోగ్య వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. ౧ సర్పంచ్ యనమదల మంగాదేవి, డివిజన్ సూపర్‌వైజర్ జి.కమలేషు, తాటిపల్లి, కాపవరం గ్రామ నాయకులు పిల్లి బాలసుబ్రమణ్యం , గీసాల సత్యనారాయణ, గుంటూరు ప్రసాద్, చిక్కాల నారాయణ తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి అన్నారు. మాచవరం-4 సచివాలయం వద్ద సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి ముక్కామల పిహెచ్‌సి వద్ద హాస్పిటల్ అభివద్ధి కమిటీ ఛైర్మన్ ఎంపిపిల అధ్యక్షతన బుధవారం ఆరోగ్యవంతమైన మహిళ- శక్తివంతమైన కుటుంబం వైద్య ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ వైద్యసదస్సులో డాక్టర్ బి.శ్యాంసుందర్, బండారులంక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎస్.అమృత, ముక్కామలలో డాక్టర్ కె.సుమప్రియ, డాక్టర్ టి.దివ్యల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి వి.విజయదుర్గ, సిహెచ్‌ఒలు బి.అప్పారావు, రవికుమార్‌లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పిహెచ్‌సిల సిబ్బంది పాల్గొన్నారు. **రావులపాలెం:** పొడగట్లపల్లి సచివాలయం-2 లో హెల్త్ ఎడ్యుకేటర్ బి ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారిణి కెస్వాతి, ఆయుష్ వైద్యులు రాజశేఖర్ ప్రసంగించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగసత్యవేణి, హెల్త్‌సూపర్ వైజర్లు బి. సత్యనారాయణ, కె.ఇందిర, ఎంఎల్‌హెచ్‌పిపి ప్రమీల, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. **పి.గన్నవరం:** బెల్లంపూడి గ్రామంలో బుధవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ బండి మహాలక్ష్మి ప్రారంభించారు. వైద్యాధికారిణి డాక్టర్ రియా ప్రజలందరూ ఈ వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండి రమేష్, సెక్రటరీ కె.భగవాన్, వైద్య నిపుణులు దివ్య, వైద్య ఆరోగ్య సిబ్బంది, చిర్రా కాంతిర్మయి, శ్రీనివాస్ రెడ్డి, పి.శాంతి, వి.రామచంద్రరావు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన
మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.34/2024, O.S.27/2024
Between:-
Sudha Satyanarayana ...DHR
And
Pithani Nagaraju ...JDR
యీ నెంబరు DHR ,JDR పైన దావా చేసి డిక్రీపొందియున్నారు. సదరు JDR కు చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్థిని వేలమునకు తీసుకొచ్చియున్నాడు. సదరు **ది.10-10-2025న** ఉదయం **10.30 గం॥లకు** శ్రీ పై కోర్టు వారి ఎదుట వేలం జరుగును. సదరు వేలం పాటలో పాల్గోని పాట పాడుకోదలచిన వారు వాయిదా తేదీన ఉదయం శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై పాటపాడుకొనవచ్చును. మిగత వివరములకు కొరకు నజరత్ ఆఫీసు నందు అడిగి తెలిసుకోవలెను.
Schedule
Dr.B.R.A.Konaseema Dist, Erstwhile East Godavari Dist, Mummidivaram Sub-Regestry Mummidivaram Mandal, Mummidivaram Nagara Panchayat, Mummidivaram Village Area, zy.dry in R.S.No.355/1 an extent of Ac.0.05 Cents out of AC.1.03 Cents is bounded by.
East : Compound wall of Bhashyam School 53 Ft
South : 20 Ft Width Road 41Ft
West : Site of Gubbala Venkateswara Rao 53Ft
North : Site of Gubbala Venkateswara Rao 41.3 Ft
The above property is with all easimentary rights, passage rights etc ..Therein.
D.H.R: Value Rs.10,00,000/-
Amin Value Rs. 25,00,000/-
శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు
నందెపు చిన వెంకటేశ్వరరావు
ముమ్మిడివరం అడ్వకేట్, అమలాపురం
ది.24-09-2025 సెల్.9885464893